జిలిబిలిపల్కులన్ విభుని
చిత్తము రంజిలఁజేయు సాధ్వి సే
వల నిరతంబుగొల్చు బుధ
వర్యుల నాదరదృష్టి జూచునో
సలలిత వాక్స్వరూపిణి ని
జంబగుభక్తిని నిన్నుగొల్తు పే
శలరచనా విధానము నొ
సంగుము సత్కృపతోడ భారతీ.

శ్రీరస్తు.

సుగుణమణి.

౧

ఆతపతాప సంహతి భయాతురులైన జనాళి కెంతయుఁ
జేతము ప్రీతిఁజెందె; వికసించెను మల్లెలు మొల్ల లెల్లెడన్
శీతలవాతపోతగత శీకరసంతతి బర్వె నయ్యెడన్
లేఁతగుపచ్చికన్ మెసవి లేడి రయంబునఁ బాఱెఁగానలన్.

నిబిడ నికుంజపుంజ రమణీయ వనాంతరపర్ణసంచయ
ప్రబల సువర్ణవర్ణముల భాసితదీప్తి మనోహరంబుదోఁ
పబలసె రత్నకాంతులన భానుకరంబులు దోఁచుచుండెఁగా
నఁబడియె నీడలెల్లను దినాంతసతీమణి దూతలో యనన్.

అరుణిమ తోఁచె నాకసము
    నందపరాంగన దాల్చినట్టి సిం
దురతిలకంబునా రుచిత
    తుల్లహరీజల బింబితంబులై
మెఱయుచు నుండెఁ జూపఱకు
    మేఁబులక ల్వొడమంగ నచ్చటన్
అరమరలేని కూర్మిచెలు
    లాటలనాడెడి సంతసంబునన్.

సమయమను చిత్రకరుఁడు ప్రసన్నమతిని
నెట్టిచిత్తరువుల లిఖియింపఁగలఁడొ
తెలియఁగ వశంబె నరులకుఁ దేఁటపడఁగ
ననఁగఁ బలువిధంబులఁదోఁచె నభ్రమెల్ల.

తనువులు నైశ్వర్యంబులు
గణియింపఁగ శాశ్వతంబుగావను రీతిన్
ఇనుఁడపరాశను విభవం
బునుఁదొలఁగఁగఁగ్రుంకె సంజపొలుపుగఁ దోఁచెన్.

అట్టితఱి కుసుమపుర వనావనికిని
ననతిదూరంబునం బొల్చునట్టి విమల
సలిలముల నొప్పుసెలయేటి సైకతముల
సుదతియోర్తుక కూర్చుండి చూచుచుండె.

సాంధ్యరాగారుణామలశాంతరమ్య
భూనభోంతరవైచిత్రిఁబూవుఁబోఁడి
తనివినొందని తమితోడఁ గనుచుచుండె
సృష్టిసౌందర్యముం జూడఁ దృష్టిగలదె.

అటునిటునేగి యాపె గగనాంతరవీథిఁ గలస్వనంబుతోఁ
పటుగతిఁ బొఱుపక్షితతివైపు తదేకనిబద్ధదృష్టి ము
చ్చటపడిచూచి పాదముల సందడిజేయక నిర్ఝరంబులన్
కుటిల శిరోజనీళులనుఁ గ్రోలివెసన్ జను వెన్కఁజూచుచున్.

వ్యాయామార్థము వచ్చిపోవు మనుజవ్రాతంబులొక్కొక్కరున్
సాయంకాలముగాఁగ నిండులకు హర్షస్వాంతులై పోవఁగన్

స్వీయంబైన ప్రభావితానములఁ దోఁచెన్ మింటఁజైవాతృ
[కుఁ
డాయేణాక్షి మరుత్కిశోరములనొయ్యంగొల్చుచాసీనయై.
కనులనొకింతమూసి యిసుకన్ వడఁబండు శిరంబుచేతిపై
నునిచి తటాలునన్నిలిచియూరకచూచును నాల్గుదిక్కులన్
విను నతిసంభ్రమంబున నవీనపదధ్వని యెద్దియేని తోఁ
చినపరులంచు సంశయముఁ జెందుసతీమణినీడఁజూచుచున్.

అంతట నెద్దియో మనమునందుదయించె ప్రియంబుఁ దెల్పన
క్కాంతజలంబులన్ శశినిగాంచె విలోల విలోకనంబులన్
సంతసమిచ్చు నెల్గు వెలుచన్ గమలాయని యేఁగుదెంచుటన్
శాంతినిబొందె నెమ్మది, నిశాసతి పర్వజగంబునెల్లెడన్.

ఎలుఁగు చెవింబడంగఁ దరళేక్షణ దిగ్గున లేచి హాససం
కలిత మనోహరాననము గాఢతరప్రమదావలోకముల్
సలలిత సత్స్వభావము నిజంబగు కూరిమిఁ దెల్పుచుండనా
యలికిడి దోఁచినట్టి దెస కామె చనంగ సవిస్మయాత్మయై.

కమనీయ దరహాసకలితాదరవిలోక
　　నంబులాయతలోచనములఁబర్వ
చేతంబురంజించు నూతన ప్రణయంబు
　　చెక్కుటద్దంబులఁ జిందులాడ
హారిదుకూలంబు లచ్చటవీఁగ శీ
　　తలమారుతంబునఁ దడబడంగ
నత్యంతరమ్యమై యలరారువక్షంబు
　　హృదయగాంభీర్య మెంతేనిఁ దెలుప

ముంగురులు ఫాలతలమున మురువుగులుక
నాతఁడిమ్మహివాఁడో వియచ్చరుండో
యనఁగ భ్రాంతిలఁ జేసెడి మనుజవరుఁడు
సుందరీమణి చూడ్కికి విందొనర్చె.

ఆతనిఁ గాంచినంత దరహాస సముంచితమైన మోమునన్
బ్రీతిదలిర్ప నాతనిదరి న్వడిఁ జేరఁగ బాహుబంధనం
బాతఁడు వైచి మోదమున వక్షమునం గదియించె నెంతయున్
జేతము తుష్టినందె వనజేక్షణ కాసికతాతలంబునన్.

వలపులుమీఱఁ గౌఁగిళులఁ బట్టి శయించిరి సైకతస్థలిన్
జలనము సుంతయైనఁ గనఁజాలము వారలయంగకంబులన్
నెల, ఘనమధ్యమం దడఁగె నింగిని సన్నగిలంగఁ జంద్రికల్
వెలికరుదెంచె నవ్విధుఁడు వేచనుదెంచిన సాక్షియోయనన్.

ఇరువు రన్యోన్యమటులఁ దారెంతదనుక
బిగువు కౌఁగిళ్లనుండిరో ప్రీతితోడఁ
దెలియఁజాలము ; కడచెనెంతేని కాల
మంత సుఖసుప్తి నా కౌఁగిలింత సడలె.

పిదప సతీలలామ ననవిల్తుని మోహనబాణమట్లు, నె
మ్మది యిగురొత్తురీతి, నవమంజుల వాగ్విభవప్రభావ స
మ్మదమొలికించు పల్కుల, నమాయిక వ్రాలెకరంబు నెమ్మిమై
నెదఁ బ్రియుహస్తమూని వచియించె "సఖా! కుశలంబుఁ దెల్పవే."

"ఏమని చెప్పువాఁడ, హృదయేశ్వరి! నిన్నను గొన్నదాది నీ
కోమలదేహవల్లరి నిగూఢముగాఁ బరిరంభణక్రియన్
వేమరుఁ జేర్చినంతట నవీనవికాస మనోహరంబునై
ప్రేమతొలంకు నెమ్మొగము ప్రీతిమెయిన్ గనినంతసించితిన్."

అనియె రమేశచంద్రుఁడుప్రియమ్మన నానుదతీలలామతోఁ
గనుఁగవ నశ్రుబిందువులు గ్రమ్మెదృటిన్ దరహాసచంద్రిక
ల్లనియె, ముఖంబువాడెను, విషాదఘనావృతమయ్యె మా
[నసం
బు, నరులఁగష్టసౌఖ్యములు పొందునొకప్పుడు చిత్రరీతిగన్.
కాతరుఁడయ్యెనాతఁడు,వికారముఁజెందెఁ,బరాకుమాటలెం
తే తరుణీమణింగని మదిన్ జనియించిన ఖేదభావసం
ఘాతముల న్వచింప, నతికష్టమునోర్చి రమేశుఁడంతటన్
నాతిని వీడిలేచె నలినాక్షికిఁ జిత్తము తత్తఱింపఁగన్.

మదిలో నెన్నఁడు నెఱుఁగని
యదటేదియొ కలిగె దేహ మలసతఁ జెందెన్
మదిరాపాన మొనర్చిన
ముదుసలిగతి జోగెనతఁడు పొలఁతి కలంగన్.

పాపభీతియు, దైవంబుపయిని భక్తి
యార్యజనములయందు నత్యాదరంబు ;
గలుగునాతఁడు విధ్యుక్తకార్యములను
మీఱి చరియించి తపియించుతీరు దెలుప
నటరమేశుండు పరితప్తుఁడయ్యెనపుడు.

తటతటలాడెగుండియలు తాపము హెచ్చెవిదాహమయ్యెఁజె
మ్మటలొడలెల్లఁ గ్రమ్మె ననుమానముదోఁచె భయంబు
[పుట్టె, సం
కటముదయించెఁదిమ్మిరులుగ్రమ్మెనుబాదములందునయ్యెడన్
గట! కట! చెప్పఁజాల భయకారణమేమిరొ వానికత్తఱిన్

అతనిమనోంబుజాతము మహత్తరశోక సమీరసంహతిన్
గతిచెడియూగె నట్టిటు లఘుంబొకఁడాతనిఁ జెందునట్టులే
కతమునవో తలంచె, మదికంపము ప్రొందెరమేశచంద్రుకు
న్నతరమణీయమూర్తియగు నంగననొర్తుకఁజూచెనెమ్మదిన్.

అతనిమానసకాసార మందు లెక్క
లేనిగంభీర వీచికల్ రేఁగి కలఁచె
వానిమధ్యంబునందు నిర్వ్యాజభక్తి
నిలిచె శాంతముతో రమణీయమూర్తి.

పఱపెఁబ్రేమైకవీక్షణ ల్గరము లెత్తి
యేమియో చెప్పె సన్నలనింతిమిన్న
జిలుగుపయ్యెద చెఱఁగుఁ దాఁదొలఁగఁజేసె
నంతకును వాఁడు స్థైర్యంబునందఁడయ్యె.

మఱియొకవైపునన్ ముదిమిమానిసియొక్కఁడుక్రూరభీషణ
స్ఫురదరుణాబ్జ నేత్రముల భ్రూయుగమున్ముడివెట్టి గోషభీ
కరమగునాకృతిం బొలిచి కానఁగవచ్చె రమేశునెమ్మదిన్
గరము భయమ్మునం దెనుమనంబున నాతఁడుతత్క్షణంబునన్.

ఉరుతరమైన ప్రేమఁగొని యొంటొరుల న్విడువంగ లేని య
య్యిరువురకు న్వియోగముఘటింప విరించిలిఖించెనంచుఁద
త్తఱమునఁ, దద్వియోగమును దాఁగనఁజాలక, శోకమంది
[యం
బగమున రే వెలుంగువిభవంబునుఁ గోల్పడియ స్తమింపఁగన్.

నిజహృదంతరశోకంబు నెఱవహింపఁ
జందురుండ స్తమింప, విచారవహ్ని

హృదయవనవాటి దహియింప, నింటివీడి
చనెరమేశుండు స్వేచ్ఛానుసారముగను.
చందురుఁ డస్తమింపగ విచారపరీతమనస్కయై కడున్
వందురుచుండెఁ జెంగలున;ప్రాణసఖుంసురమేశచంద్రుఁడున్
డెందము కుందుచుండఁగ వడింజనెఁ దన్విడనాడియంచునా
సుందరి బాష్పము ల్విడుచుచు న్గమలావతియేఁగెనింటికిన్.



సు గు ణ మ ణి

౧

మఱుదినంబున నిజగృహంబందు నొంటిఁ
గూరుచుండి మనంబునఁగుందు చుండె
నలర మేశుండు ప్రణయిని నాత్మ నెంచి
తలఁచెనేమేమొ మానముద్రనువహించి.

అంతనచ్చటి కరుదెంచె నతనితండ్రి
యగు సుమాకాంతుఁ డెంతయు నాదరమున
కొడుకుమనమున నెలకొన్న కొందలమ్ము
చూపులోపలఁ జూపట్టుచుండ నతఁడు.

మనమున సంభ్రమంబు ననుమానము డిందుపడంగఁ జేసితజ్జనకున కంజలిన్మొగిచి సత్కృతిపూర్వకలోచన ప్రభంగనుఁగొని సేమ మారసి తగన్దనుజేయఁగలట్టి యాజ్ఞలన్బనిఁగొన నుంటినంచు నిలువంగని ప్రేమపురస్కృతంబు
[గన్.

జనకుండాతనిఁ జేరదీసి కరుణాసంపూర్ణుఁడై చూచియిట్లనియె న్వానికి ధీరవాక్యముల నత్యంతప్రియం బొప్పఁగన్వినురా ముద్దుకుమార! నాపలుకు సంప్రీతుండవై సత్వరంబునఁబెండ్లాడుము పుత్త్రవంతుఁడవునై మోదంబు చేకూర్చుమా.
[మా.

అనవిని పుత్త్రుఁడిట్టులను నయ్యయిదే మిటులాడెదీవు, నా
మనమున నింత శీఘ్రముగ మానినిఁ జేకొననిచ్చలేదు, నీ
పనుపు నతిక్రమింతునని భావనసేయకు కొద్దిలోననే
గొనియెద మానినీమణిని కూరిమినీతగు నాజ్ఞతోడుతన్.
అనినఁబుత్త్రుని మాటల నాలకించి
నుంత వెఱఁగంది మఱుబల్కె శాంతమతిని
ఎఱుఁగమింజేసిఁ బలికెదవిటులనీవు
బాలుఁడవు నీవు లోకానుభవము లేదు.
పాపపంకిలచిత్తులపరుసదనము
కార్యనైపుణిగల యట్టిఘనుల మనము
పుణ్యపాపంబులను దెల్పుబుద్ధిలవము
గన్నయది లేదురా నీకుఁజిన్నతనము.
మోసముఁజేయఁగ నెన్నో
వేసంబుల వేయునట్టి విషమతులగనం
గా, సత్తి లేదు వినునీ
కోసరమేఁ జెప్పుచుంటి కూరిమిపట్టీ !
ఎన్నో దినములఁ గడపితిఁ
బన్నంబులదాటినాడ, వార్ధక్యంబం
దున్నాఁడ నిపుడునిన్నని
చిన్నన్నా! వినుము నుడుల స్థిరమతితోడన్.
దారుణమైన కష్టసముదాయతరంగము లెన్నియేని సం
సారగభీరభీకర విశాలసముద్రమునందు దాటితిన్
దీరెను గాలమింతకు, సతీమణి నన్వెదనాడె నింక నీ
కూరిమిపట్టిఁజూడ మదిగోందల మంది తపించెఁబుత్త్రకా

ఆలసించితి నే వివాహంబునాడ
కెన్నియో వత్సరంబులు ఖిన్నమతిని ;
కాననీవు సతింగొని కాంచుమయ్య
యతులవైభవ భాగ్యముల్ సుతుసిఁబొంది.
అనవిని మానమానసుతునల్లనఁజూచియతండువల్కెఁదా
వనశుభరూపసద్గుణవిభాసితసుందరి, నవ్వయోవిలా
సిని సుగుణ న్వివాహమగు శీఘ్రముగా ననురాగమొప్పనో
తనయ! సుఖంబుగల్గు వివిధార్థము లెల్లను నీకుఁజేపడున్.
దుర్భరరుజార్తి నెంతయుఁ దూలి దేహ
మంతకంతకు క్షీణింప వంతఁబొంది
మరణశయ్యను జనయిత్రి మమతఁబలుకు
పలుకులై నను మదిలోనఁ దలఁపుమయ్య.
నావుఁడు తండ్రిమనంబు నెఱింగి ము
మ్మరదుఃఖమున వానిమదికలంగ
స్వర్గస్థయైనట్టిజనని రూపమ్ముహృ
దయమునఁగన్పట్టి తన్నుశోక
విహ్వలచిత్తుఁగావింప శుభేక్షణ
సుగుణ తన్నాదరముగను జూచు
నట్లు ప్రసన్నాననంబుతోడుత నిల్చి
చెంగటనున్నట్లు స్మృతికిరాఁగఁ
జనిన జనయిత్రిమాటల విననిపాప
మావరించినగతి నిజమానసంబు
సంక్షుభితమౌచునుండ విశ్వాసమతిని
గమల దనుజూడచిత్తంబు కలఁతఁజెంద.

విలయ కాలంబునందుఁ జృంభితసముద్ర
వీచికానీకములమాడ్కి వెడలితలఁపు
లెన్నియో వానిమదిఁజలియింపఁ జేసె
వర్ణనాతీతమై యుండెవానిమనము.
ఏమియుఁ జెప్పఁగ నోపక
వ్యామోహితమైన జీవయంత్రముమాడ్కిన్
దామానము నూనఁగఁజిం
తామతితోడుత ముదుసలితానిట్లనియెన్.
మారువచింపవేలర కుమార! విషాదముత్వన్ముఖంబునన్
జేరుట తేట తెల్లమతి శీఘ్రముఁగాఁగ వివాహయత్నమున్
మీఱకఁజేయు మియ్యెడల మిక్కిలిసాధ్వని మేనగోడలిన్
గారవమొప్పఁజేకొనుము, కల్గెడు సర్వసుఖంబు లియ్యెడన్.
అనివచియించి నెమ్మదినహంకృతి నచ్చటువానిపోయె నా
యన,తనమానసంబుననుయాతనఁబొందెర మేశుఁడెంతో,వ
ద్దనిన వివాహమేర్పడుట తథ్యమయున్నటులాయె నింకనే
మనఁ జనుమాకు లోకమున నన్నివిధంబుల నన్నిచిత్రముల్.

* * * *

ఏమిఁకఁజేయు వాఁడఁ, దెరువెయ్యదినాకుఁ, బ్రియంబుఁ
[గూర్చున
శోకమలివీడ నెట్టు లొనఁగూడును, దండ్రికి నప్రియంబుగా
నేమనిసంచరింతు, జనయిత్రిమృతింగను నాఁటిమాటలెం
తేమది సంచలించె నిఁకనేగతిఁబోవుదు నేమిసేయుదున్.
చిన్నతనంబునుండి తమిఁజెంది సపర్యలఁబ్రొద్దుపుచ్చుచున్
గన్నియ నన్నునమ్మికొనిగాఢతరప్రమదంబులోఁ గొనన్

జిన్నెలవన్నెలన్ జిలికి స్నేహామతిన్ గనుచుండెనన్ను నా
యన్నులమిన్న యాసుగుణ యాదరమెట్టులఁ ద్రోచిపుచ్చె
[దన్.
నెచ్చెలియై తనర్చె రమణీమణి క్రీడల రోజులెన్నియో
పుచ్చెమదీయసన్నిధి బ్రమోదహృదంతరయై సతంబుఁదా
మచ్చికభావభావయని మామకసౌఖ్యము గోరుచున్నదై
హెచ్చగు కౌతుకాన మదిరేఁకుఁణ నేమని వీడనోపుదుఁ.

ఆగభీర నిశాసమయంబునందు
నిదురఁగానక పొత్తమేఁ జదువుచుండఁ
జేరి సుగుణ నాపజ్జను గూరుచుండెఁ
గోమలస్నిగ్ధభావంబు కూర్మిఁదెలుప.
ఆదరహాస చంద్రికలయందము, నావెమనోజ్ఞ రూపమున్
జైదలినోటఁ జిల్కు పరువంబగు మాటల తేనెసోనల
య్యాదరభావమున్మనమునందుఁదలంపఁగనొక్కటొక్క టే
కాదని యెట్టులాడుదు నఘంబు నను న్మతిచుట్టుముట్టదే.
ఆశిరీష పేశలమగు నంతరంగ
మావినమ్రిత నిశ్చలంబయిన భక్తి
యట్టిసుగుణంబులకు నిలయంబుగాన
సుగుణమణి యన్నివిధముల సుగుణమణియె.
అనుచు నెంచె రమేశుండు మనమునందుఁ
దిసుగవాని మానససరోవరమునందు
హంసగామిని యింకొ ర్తుకాటలాడె
మంద హాసాంచితమగు నానందగతుల.

నిరుపమవిలాస లావణ్యగరిమనావె
హృదయఫలకంబునందుఁ జిత్రించెనతఁడు,
చిత్తము త్తలపాటును జెందె నతఁడుఁ
చిత్తజుం డేయమది నిట్లుచింతఁ జేసె.
లలితమనోహరానన విలాసము, కెంజిగురాకు మోవిచి
ప్పిలునుడికారపున్ సొబగు, వేనలిసొంపు కటాక్షవీక్షణల్
చులకనచేయు రిక్కలను చొప్పననొప్పు నఖాగ్రసంపదన్
బొలిచిన నామదిన్ గమలఁబొమ్మని యేనెటునిల్వనోపు
[దున్.
నాఁడు, దినాంతమందు విపినాంతర భాసురసైకతంబులన్
బోడిమితోడ నాపయినిఁ బూవులఁజల్లి ప్రియంబుఁ దెల్పున
చ్చేడియ, కోమలాంగి, మృదుచిత్తము శీతలదృష్టి, ప్రేమ
[మున్
బాడిదొఱంగి యేగతినివంచనఁ జేసి సుఖంపనోపుదున్.
అనిమదినేమో నిశ్చయ
మును జేసెనతండు, మోద మొదవింపంగఁ
దనకట్టెదుటను నిలిచెను
వనితామణి సుగుణ పుష్పవల్లరి వ్రాలెన్.
చనువు ప్రేమంబు మెఱయ నవ్వనజనయన
బావ! నీవేల యీలీలవంతనొందు
రీతిఁగాన్పింతు, వఱువాత రేవెలుంగు
మాడ్కినీమోము వెల వెలంబారె ననిన.
నేరమెద్దియొ గావించి నీతివిడిచి
వర్తిలు నభాగ్యురీతిఁదానార్తి నొంది

మోహమువాంచియు నున్ననిముదితకనియొ
వంత నామానసమున నావంత లేదు.
అతిరహస్యకార్యంబు నేమతినిఁదలఁచు
చుంటి నెన్నియొరీతుల నోలతాంగి
యొంటినిశ్చల మనమున నుండవలయు
వేగపొమ్మాన్నవలకు నన్నుఁ వీడినీవు.
అనఁగగుండియ ఝల్లుమనియె లతాంగి దం
భోళితన్నడఁచెఁ బాతాళలోక
మున కంచుభీతిల్లెఁ దనుగష్టసంచయం
బులు చుట్టుకొనురీతిఁ గలఁగెమదిని,
దనకుఁజెప్పఁగరాని ఘనరహస్యంబెద్ది
యనుచుఁ జింతించె నావినుతశీల
నీరు కనీనికల్ జాఱ నెవ్వగడిందు
పఱచి యచ్చటువాసి యరిగెనతని
ఘనవిషాదావృతంబగు మనమునందు
మెఱపురీతిని, ప్రేముడిందరుణియొక తె
నిలిచి తనుఁగొల్వ నిశ్చింతనిలిచె నహహ
యెంచశక్యంబె ప్రేమచేయించుపనులు.
శైలశిఖాగ్రమందు, జలజాకరమధ్యమునందు, నగ్ని, నా
భీలవనాంతరంబున, నభేద్యమహార్ణవ వీచులందు నా
హా! లవమేనిజంకక భయంపడఁబోవక వెన్కఁదీయకే
చాలఁగఁజొచ్చుప్రేమకువశంవదులేగద జీవులందఱున్.

—••••

సు గు ణ మ ణి

3

కలకలారావమంగళ తూర్యనాదంబు
లండజంబు లజాండమందునూఁదె
క్రమపుష్పపరాగ కలితచారుసుగంధ
మారుతపోత సంచార మొదవె,
శబలితపురుహూత చాపకాంతులఁబుష్పి
తలతాంగనల్ హాసములను జేసె
ఆమ్రమహీంజాగ్రమందు నిల్చినకోకి
లపురోహితుఁడు గానలహరినించె

నఖిలజీవులు నానందమనుభవించి
రతులప్రత్యూషలగ్నంబునందు మించి
భువనమోహనకర చారుమూర్తియైన
పూర్వదిక్కాంతభానుండు పొందునపుడు.

ఆసమయంబునందు గగనాంతరవీథి సమస్తదేవతల్
సేసలు ముత్తియంబులనుఁ జిత్రమాలర్పఁగఁ జల్లిరోయనం
గాసిరులొల్కు నప్పురగృహాంగణ పంక్తుల రంగవల్లులం
దీసి రనేక భంగుల సతీనివహంబుముదంబు తోడుతన్.

కుసుమపురంబు నెల్లెడలఁ గోరిక లీరిక లెత్తునట్లు లిం
పెసఁగ సమస్తగేహములు పేర్మిఁ దొఱంగియు దైన్యమొం[దుచున్
ముసలిగృహంబునన్ సుగుణముమ్మరమైయెదఁ గాల్చునా[ర్తితో
దెసలనుఁ జూచుచున్ గలఁకఁ దేరి ససంభ్రమచిత్తవృత్తితోన్.

వేఁకువఁ బ్రాణమిత్రుఁ డటవీస్థలి నెంతయు వంతఁ బొంది దా
నాఁకట డప్పిమేనొలయ నంచితమైన ముఖారవిందమెం
తో కళఁ దక్కియుండ మదిఁ దూలుచునున్న సతీలలామతోఁ
బోకను స్వప్నమందు విరిబోఁడి గనెన్ సవిషాదచిత్తయై.

కలనిజమాయె, కాంతుఁడటు కాననసీమఁ జరింప నేటికి
న్నలికులవేణి యెవ్వతెనయంబున నాతని వెన్నునంటి, యూ
ర్పులవడిఁ బుచ్చుచున్న డచిపోయెడి, మామకమానసంబు చిం
తలఁబడి యిట్టులుండఁగఁ గతంబు నెఱుంగనిఁ కేమి సేయుదున్.

అనుచు డెందంబు సందియంబున, విషాద
మునను, గలగుండువడఁగఁ దాముమ్మరమగు
హృదయచాంచల్యమునుఁ బొందినుదతి సుగుణ
యరసె గృహమందు నెల్లెడ లాతురమున.

చూచినపట్ల నేమగుడఁ జూచు, విచారము మానసంబునన్
దోఁచిన నేలొకో యనుచుఁ దొయ్యలి నిశ్చలచిత్తవృత్తితో
లోచనముల్ మొగిడ్చి కమలోదరు నెంచు నిజేశుసాకఁగన్
లేచినవేళ గావలయు లేదు మనంబున స్థైర్యమింతయున్.

ఎచ్చటఁ జూచిన నేనియు
నచ్చెడె రమేశచంద్రుఁడటఁ గానక వే
వచ్చి యుమాకాంతు నిదురఁ
జెచ్చెర లేపంగ నెంచి చింతాకులయై.

ఎంచి గృహంబులోపల రమేశుఁడు లేఁడనువార్తవిన్నచోఁ
బెంచిన తండ్రి యెవ్విధిని భీతిలునో యను సంశయానఁ గ్రొ
మ్మించుమిటారియా సుగుణ మేనువడంకఁగ వృద్ధుడా సెఁ బ్రే
మించు వరుండు దన్విడువ, మేనువడంకుట సాజమౌఁగదా.

పోరణగండ్ల మార్గమునఁ జొచ్చు దివాకరుకాంతిపుంజమెం
తో రమణీయమై యలరఁ దొయ్యలి మిన్న గృహాధినాథునిన్
జేరెను నిద్రలేపమదిఁ జింతనఁ జేసె నతండు కోపమును
డ్డౌర యటంచుఁ దత్క్షణము యచ్చటు వీడెవిషాదమందు
[చున్.

సదనము వీడి పోయెఁ బెలుచన్నిజమానసహారియైన యా
యదయుఁడు, వేఁకువన్ననె మహాభయదంబగునట్టి
[స్వప్నమున్
ముదుసలి సెజ్జపై నిదురఁబోయెడు లేపినఁ గోపమూనునో,
సుదతికి నెవ్విధంబునను జూచిన యోచన తోఁచదక్కటా.

ఏమియుఁ బాలుపోక కమలేక్షణ యట్టిటుచూచిచూచి, ని
ష్కామునకయ్యె, కటా! యని వికారముఁ జెందరమేశుసెజ్జపై
నామెదృగంచలంబుల వినమ్రమతఁ బర్వఁగఁ జేసె నంతలోఁ
బ్రేమముతోడ గుప్తముగఁ బెట్టిన లేఖను గాంచె నొక్కటిన్

హృదయము కంప మొందెఁ దరళీకృతమైన సరోజమట్లు, నీ
రదనిబిడాంధకార విసరావృతఖాంతర రాజువోలె; నా
మృదులలతాంగి యాననము మిక్కిలి కాంతిఁ దొఱంగె రేఖనె
య్యదిగనెనో గదా సుగుణహాయని వ్రాలె విషాదమందు[చున్.

తొలుతముత్యాల సరమట్లుతోఁచు వ్రాలు
గనుఁగొనిన యంతఁదనప్రియకాంతు వ్రాఁత
యనుచు నెఱిఁగెను సుగుణ; విధాతచేఁత
నాతి యేరీతిఁ బ్రతిసేయు నక్కటకట!
శ్రావణంబునఁ జందురు సాంద్రకృష్ణ
వారిధరసంచయము గప్పువరుసఁదోఁప
మొగము నలకలు గప్పంగ మోవి బెదర
సుదతి యక్షరపంక్తులఁ జూచుచుండె.
జాము ప్రొద్దయ్యె నినుని నిశాతకరము
లెంతయును వెట్టఁబుట్టించె నంత నిదుర
లేచె నా యుమాకాంతుఁడు లేమ సుగుణ
కొఱకు నెలుఁగెత్తి పిలిచెను గూర్మితోడ.
పిలువ నాకేమియును మాఱు పలుకదయ్యె
నేలొకో యని యాతండు నెమకికొనుచు
నింట నెవ్వరిఁగానక హృదయమందు
వంతగదురంగఁ జూచెను భ్రాంతుఁడగుచు.

సుతుఁడు రమేశుఁ డెచ్చటను చూచిన లేఁడు విశేషమేమియో
పతి సుగుణాన్ననన్; మదివిచార్యమటంచును నాతియున్న యా
గతిఁ జనుదెంచి చూచె నధికంబగు శోకభరంబుఁ దెల్పు నా
యతివ వికీర్ణకేశనటహా! యని యూర్పులఁ బుచ్చు చుండు
[టన్.

ముదుసలి చూడ విషాదపు
వదనము కలరూపు సెప్ప వనితామణి తా
మది నిలుపోపక యేడ్చెను
సదనము వర్జించి భావ సాగెనటంచున్.

ఏమి రమేశుఁ డేగెనెటు లేయని యాతఁడు సంభ్రమంబునన్
గోమలిఁ జేరరా సుగుణ నోటను గద్గదికంబు వెంపునన్
రామిసి మాట లెవ్వియుఁ గరంబునఁ జాబును దీసి దానియం
దేమి లిఖించెనో యని మదిన్ దమకంబు జనింప జూచినన్.

చూడఁగఁ జూడ నాతనికసూయ మనంబున హెచ్చఁ
[జొచ్చె, మా
టాడఁగ నోడెఁ బండ్లను బటాలున రాచి శిరంబు నూచుచున్
గాఁడు సుతుండు నాకు ననుఁ గాదని నంతటి నుండి యిచ్చమై
జేడనుఁ గూడ నెంచెనని స్వీయముఖాబ్జము జేవురింపఁగన్.

ఏమేమిరొ యస్ఫుటముగ
భామినితోఁ జెప్పి తనదు భావమునందున్
గోమల తత్వము పీడి యు
దేమిరొ క్రోధాత్ముఁడగుచుఁ దీవ్రతఁ బలికెన్.

సుగుణా! కొమరుండు నామాట [illegible]
సరకుం గొనకుండ నేఁడొ[illegible]
నెంచి యిలువిడి ; [illegible]
నఖిల విధ సాహసంబుల [illegible]

అత[illegible]
దలఁచు [illegible]
నీవ సూచుఁడై [illegible]
వాని వర్జి[illegible]

ఆతఁ డేగతిన్నైన నీవాని [illegible]
తేఁజనదు సుమ్ము నా ప్రాణాల దేహమందు
నసువులున్నంత కాలంబు నయము [illegible]
వర్జితుండగువాని ప్రథనంబు వినుతు.

అని వచియించి క్రోధజనితార్తిః రుద్ధగళస్వనంబుతో మిసుమనుఁ గాన కామునసలిమిక్కిలి [illegible] మహారాజ్ఞిఁ గనుపడ వీడెనాస్థలము ; [illegible] తనికిని క్రోధమొందుటెట్లు ఘాతలిఖించెనో [illegible]. ముదుసలి యేగినంతఁ గదుపుంగలుగించు [illegible] మదిత విచారదూరుఁడయి [illegible]ంబుగా మదిశిలఁ జేసి వాకొనినమాటల నెంచుచు [illegible] బదిలముగాన లేక పలుభంగులఁ జింతిలుచుండె నచ్చటన్.

సుగుణమణి



౪

తరణితీక్ష్ణాతపతప్తయైన జనాళిఁ
జేయుసన్నల బిఁల్చు చెట్లనీడ
వచ్చినవారి సంభావనం బొనరించి
స్వాగతంబిచ్చెడి చల్లగాలి
స్వాగతంబునవారు సంతసింపఁగఁ ద్రావ
నీటినిచ్చెడి రమణీయసరసి
నీరంబు సేవింప నెమ్మనంబునకు నా
హ్లాదంబుఁగొల్పు నీరజచయంబు
ఆమ్రకిసలయంబులఁ గడుపార మెసవి
“కో” యను మనోహరములగు కోకిలములు
భక్షణకునారఁబండిన ఫలములరయఁ
బడఁతి ! చూడుమీయుపవనభాగ్య గరిమ.

ఆరవికాంతి తప్తమగు నాసహకారము తన్ను జేరఁగన్
కూరిమిమీఱఁ జీరునవకోమల పల్లవసంచయంబుచేన్
గారవ మొప్పఁ బాంథులనుగాంతరొ! స్వార్థవిసర్జనంబుఁదా
నేరువవచ్చు దీనిఁగని ; నీతిపరోపకృతంబ యన్నిఁటన్.

అని నయగారపుం బలుకులాడుచు నీరముపొంత, దట్టమై
కనుఁగొనఁ బండువాపువుల క్రమపరాగసరాగ శయ్యయం
దున, రవితేజమున్ దొలఁగిదుర్బలుఁడౌతఱినాటతోఁటలో
నును నెలతాల చెంత రమణుండువసించె నెలంతతోడుతన్.

కరము కరంబునం గదియఁగాఁ గమలావతి యోరచూపులన్
గరముఁ బ్రియంబుమైఁ బ్రియుని గన్గొని, వామభుజంబుపై ప
[యం
ట రజరుగన్విలాసముగ నట్టిటులాడెడు నాయురోజముల్
ముఱిఁగుచుఁ జక్కఁ జేసి తనమోమునఁ జిర్నగవంకురింపఁ
[గన్.

అతిరమ్యంబగు పల్కుల
నతిహృద్యముగాఁగఁ బ్రియునకవనతముఖియై
సతి కమలావతి గుణవతి
యతివ యనెన్మంద మృదులమానటు లంతన్.

నీపదదాసినై మెలఁగ నేనొనరించితిఁ బున్నె మెంతయున్
రూపరి ! భాగధేయమవిరోధము, పెన్నిధియైన యట్టి నీ
ప్రాపుకరంబు పేదను దిరంబుగ నాకు నపేక్షణీయమై
చూపిన భక్తపోషకుని స్తోత్రమొనర్చిస్మరింతు నెమ్మదిన్.

చిన్నతనమందె నమ్మయు నాన్న నన్ను
విడిచి పోయిరి యొంటిమైఁ బుడమినుంట
నీకుఁ దెలియనిదే యిది, నిన్నుఁ గన్న
నాఁటినుండియు నీయెద నాకు మనము.

ఏసమయంబున నిన్నెద నెంచితి
నేమొ తిరంబుగ నీపయినా
కాన జనించె మహాగుణ మండిత
కాననమంద సహాయమునన్
గాసిలు నార్తకుఁ గూర్చు శరణ్యము
గా భవదీయముఖాంబుజమేఁ
జేసిన పున్నెపుఁ జేఁతఫలంబునఁ
జేసి లభించె విశిష్టమతీ.

అను వినయోక్తులం బలుకునయ్యతివ న్బిగికౌఁగిలింతచేఁ
దనుపుచు వామభాగమునఁ దద్దయు నిల్పికరంబు నిచ్చలం
బనిసతి ప్రేమమున్దలఁచి యాతఁడు నెమ్మదిసంతసించెఁదాఁ
గొనిన సతీమణీ హృదయగూఢ సఖిత్వము తుష్టినింపదే.

వారిసాత్త్విక భావసంభవములైన
స్వేదబిందువులారిచి మోదమలర
మలయమారుతకై శోరచలనమహిమఁ
జెలియ నీలాలముంగురుల్ చెదరఁజేసె.

అలికుల కలరవమెలమినిఁ
దెలిపెడు వలనను మెలఁగెడు తెలికమలమునై
యలరెడు చెలియ మొగమునను
నలకలఁ జెలువుఁడు నెగచెను నతిముదమొదవన్.

కురులనుజక్కఁదిద్ది నవకోమలపల్లవ సన్నిభంబునౌ
తెలివకరంబువట్టి గణుతింపుచుఁ బ్రేయసి! కాననాంతర
స్థ రమణరత్న రాజమును శాంతివహించి గ్రహించుఁబూ
[రుషుం
డవయుఁగ నెచ్చలేనిమణిడాయునె పూరుషునెంజవానినిన్.
అనవుడుఁగాంతుప్రేమమునకెచ్చెరువందుచుసంతసించు నా
వనిత కరంబు సమ్మతిను వాంఛిముఖంబు నిజేశుఁజూడఁదా
ననియె, ప్రియా! మదీయహృదయాంతరమైన ప్రియంబు
[నొక్కఁడున్
విని చెడఁజేయు దేహుసినఁ బ్రేమఁడినిట్టులఁబల్కె నాతఁడున్.
అతివా! నీకుఁ బ్రియంబుఁ గూర్చు పనిసేయన్నేర్తునేల్లైన,వి
శృతమారీతి శ్రమంబు లంచనక నాలోనున్న ప్రేమంబుమై
జతనంబున్ బొనరింతు; చేయవలతుఁ సామర్థ్యముంజూపు
[చున్
శ్రుతిపర్వంబుగ నీదుకోర్కులను నారూఢస్థితిం దెల్పుమా.
నినుఁజేకొంటి నటంచుమజ్జనకుఁడెంతే క్రోధముజ్జెందె, నె
మ్మనమందాతని శాసనంబువిడియో మత్తేభరాడ్గామినీ
ననవిల్తుండు త్వదీయరాగవశతన్ రప్పించెసీరీతిఁ బా
వనమాజీవులప్రేమ మేగతుల వ్యాప్తంబౌనోయిచ్ఛారతిన్.
ఇంతటినుండి మద్గృహము నేవిడనాడితి నెవ్విధంబు నే
వంతలఁబొందినన్ సుభగవారిధిఁ దేలిననట్టులైన నా
పొంతకుఁ బోవనొల్లననబోఁడి త్రిశుద్ధిగనిశ్చయంబు, నీ
చెంతవసించెద న్సుగుణఁజేకొన నామనసొప్పకుండుటన్.

అనెడిగంభీరవాక్యంబు లాలకించి
ప్రియుని నిశ్చయమునఁ గొంత వెఱఁగుఁజెంది
మదినిరాశాహతంబైన మోడ్కిఁజెందఁ
గమలయొక్కింతతడవు మొగంబువాంచి.
రాజనాధీనమైయుండె యువతి మగుడ
వికసితాబ్జసమంబునై ప్రీతిఁ గొలుపు
మంద హాసాంచితానన మందు సతికి
గలుగు నిచ్చల కూరిమిఁ దెలియఁజేయ.

ఆతనిఁ గాంచి యిట్టులను నార్య! త్వదీయసుఖంబు నేగతిన్
జూతు ఘటింప దానను విశుద్ధమతిన్వచియించుచుంటి నీ
వా తరుణీమణిన్ సుగుణవైభవరూప సుశీల సన్మణిన్
బ్రీతి చెలంగఁగైకొనుము ప్రేయసిగాఁగ సుఖంబు చేకుఱున్
కాదని చెప్పఁబోవకువికారముఁ జెందకు సుందరీమణిన్
మోదముమై గ్రహించు మనుముందుగ నీకు సమస్త [సౌఖ్యముల్
వైదలిఁబొందఁగల్గు ననివార్యకృపామతివై ప్రియంబుగా
నీదయయున్న నే విభవనీరధిఁ గ్రుంకెద నీకు దాసినై.

సుగుణ నుద్వాహమాడిన నగణితమగు
సౌఖ్యసంపదల్గలుగు సంశయము లేదు
ముదిమిఁ బొందిన తండ్రికి మోదమొదవు
తావక సుఖంబు నన్నును ధన్యఁజేయు.

సుతుఁగవనెన్నొకష్టముల స్రుక్కికుమారునిఁగాంచినంతనా
వెతలుదొలంగెనంచునిలువేలుపులన్నుతియించియెన్నియో
వితముల శైశవంబునను బ్రేముడిఁ జూపిన తల్లిదండ్రులన్
మతిదలపోసి వారలకు, మానసమందునఁ బ్రీతినింపుచూ.
కడపటి బోటిమాటకు ముఖం బరవాంచి రమేశుఁడత్తులం
బోడమెడు నీళులన్ మఱుఁగుపుచ్చి "ప్రియా! యిటులాడఁ
[జెల్లునే
యెడపఁగరాని ప్రేమలత వీవనినెమ్మిని నమ్మినాను నీ
నుడువులు బెట్టిదంబులు వినోదమునం దెదనీదుపొందునన్.
అనియనురాగ మొప్పఁబలుకాడుని జేశు హృదంతరంబు మెం
త్తనిదిగనెంచి, చెప్పినవిధంబున కెంతియు వంతనొంద య
వ్వనిత బిరానలేచి, సుమవల్లికనొక్కటిఁదెచ్చి కంఠమం
దునిచె రమేశచంద్రునకుఁ దుమ్మెదమొత్తము ఝుంకరింపఁ
[గన్.
కరమనురక్తితోడ సతి కాయము నంటిప్రమోదచిత్తత
త్వరతనుఁదెల్పు చిర్నగప్రవృత్తియు భాసురకేశబంధమున్
సురుచిరదేహకాంతులు నిజోచితమాత్రిపతోఁ జెలంగున
త్తెఱవను గాఁగిటం బెనఁగి తేలెసుఖాంబుధి నాతఁ డయ్యెడన్.
తనుజూచి పిదపచంద్రునకుఁ దెల్పఁగఁబోవు
గతినినుండస్తాద్రి గమనుఁడయ్యె
సకలజీవులు బైటసంచారములమాని
వేగమందిరముల కేగఁజొచ్చె

అపరదిక్కాంతాముఖాబ్జంపు నూతన
రాగంబునా దివిరాగ మొదవె
నవనవనాయికా నాయకప్రేమంబు
ప్రేరేప శశివచ్చురీతిఁ దోఁచె
సంజ కెంపును ధవళిమనసమయఁజేసె
నిరుపమంబయి శుద్ధమై నెగడువారి
దైవికాయత్తమగు ప్రేమదయనుఁగాంచ
వచ్చెనోయన జాబిల్లివచ్చెనంత.

జాబిలిఁజేనిఁజూపి జలజాక్షీ! కనుంగొను మాకసంబునన్
దాఁబరివెన్ శశాంకుకిరణంబులు; నీచెలిమై మెలంగఁదా
రాఁబనిఁబూనిచందురుఁడురాక కరంబులనంపెఁ,జెల్మియుం
దేఁబడియుంట, నీముఖము తేజమయింతలు సేసెనిత్తఱిన్.

అనినఁగలకలనగుచు నయ్యాతివమిన్న
ప్రియునకిట్లనునార్య! మీప్రేమదక్క
యీవెకింకేమి గలదంచు నింపునింపు
మధురసల్లాపముల తోడమరులు గొలిపె.

పలు తెఱంగుల నీరీతిప్రణయవాక్య
చాతురీమహిమాన్విత స్వాదుకలన
నిపుణులగు వారలుండిరి; నెమ్మికలిమి
గలుగువారల కన్యంబు గలుగనేల.

ఆవిధమునున్న యెడవా
రావలఁగనుగొనిరి చాల నలజడిఁబడుచున్
భావముచలియించిన దం
తావళమోయనఁగవచ్చు తన్వినొకర్తున్.

అంత రమేశచంద్రుఁడు ప్రియాంగనచేయి బిరానపట్టి యో
యింతి గృహోన్ముఖంబుగను నేగవలెన్ బదమంచునం
[భ్రమ
స్వాంతవిచారచిహ్నములు పైఁబడకుండగవేఁటుమార్గముఁ
జెంతలఁదీసిపోయెఁ గడుశీఘ్రగతి, న్గనుచూపుదాటుచున్.

* * * *

కడచెను వత్సరంబొకటి కాంచనసైకత భూవిహారముల్
వడిజనిమావి నీడలశుభస్థితి నుండుటపూలతోఁటలన్
విడియుటలెల్ల స్వల్పగతినేగె; రమేశుఁడు బోటికూటమిం
బడసె నిజానురాగవశవర్తనమై తొలినాఁటిప్రేముడిన్.

కాలవశంబునఁ గమలకుఁ
జూలొదవె నవీన కాంతిశోభితగాత్రం
బాలోలాక్షులు గడుఁబ్రే
మాలయములుగాఁగనొప్ప నలసతవడినన్.

పదిమాసంబులు గడవఁగ
నొదవెఁగుమారుండు సతికినుత్సవ మొసవన్
యిదమిత్థం బంచునుదా
మదిలెక్కడరాని మోదమందెవిభుండున్.

సుగుణమణి

౫

సుంతయైననుఁ బ్రేమలేకయసూయఁజెందిర మేశుపై
నంతకంతకుఁ గష్టుఁడై వినినట్టి పెండిలి మాటలన్
స్వాంతమెంతయుగడ్డకట్ట నిసర్గనిర్దయుఁడయ్యుమా
కాంతుఁడుండెను; దీర్ఘకోపముకంటెశత్రువుగల్గునే.

సుగుణ నిజానురాగము విశుద్ధమునై నిజచిత్త చోరుపైఁ
దగుల నతండు దన్విడిచి తానలచెన్బర కాంతనిట్టులం
చు గణనసేయుదాపె, పరుఁజూడదు, సద్గుణరాశిలోన దో
షగుణము కానుపించునె రసజ్ఞులకిందునియందు నెందుసన్.

ముదుసలి పలువిధముల న
మ్ముదితను వేఁడొకనిఁ జూచి మోదమెలర్పన్
సదమలమతి పెండిలి చే
సెదననియెఁ దలంప దన్యుఁజిత్తములోనన్.

ఎన్నివిధంబులన్దలపఁ నెంచిన నాపె రమేశచంద్రుపై
నున్న మనంబుఁ బోవిడువనొల్లదు, సద్గుణవర్యులెందఱున్
మన్ననఁ జూఁడుమంచు పలుమారులు సెప్పెదు మామ [వాక్కులన్
మిన్నగ నెంచదాయతివ మేలగు బ్రేమద దన్యుఁజూచునే.

నిజమనోనాథుఁ డావల నెలఁతఁ గూడి
యిష్టసుఖములఁ బొందఁగ నేగెననెడి
చింత యావంతయేని యాయింతిమనము
కలఁతపెట్టఁగ జాల దేకారణంబొ.

బాల్యకాలంబునందున బావతోడి
సరససల్లాప మధురసాస్వాదనములు
నాఁటి యనురాగమంతయు నాతిదలచు
నగ్గలంబగు ప్రేముడి ననవరతము.

తలఁచి యత్యంతసంతోష కలితహృదయ
యగుచు మురియుచు ననురాగమందుచుండు
నలరమేశ చంద్రుని నాపె యాత్మ నెంచి
సుఖ సుషుప్తినిఁ జెందెడిఁ జోద్యముగను.

ఆతరుణీమణీ హృదయమాగతినుండె రమేశచంద్రుపై
నాతత దివ్యరాగ కలితాంతరయై, యొకబాలుఁగాంచెనా
నాతి రమేశుకాంతయని సంతట పుష్పితమైన మాధవీ
జాతిలతాంగనఁ దనరిచెఁ జాల మనోహర రీతినయ్యెడన్.

మునుపటికంటె నత్యధిక మోహముతోడ రమేశచంద్రుపై
వినుతసతీమణీ హృదయవీధి చెలంగఁగ, వానియింటికిన్
జనితనచేతనైన యుపచారములెన్నియొ చేయు, వృద్ధకున్
గనుఁగొనరానిరీతి నధికబంగు కూరిమినాపె నిచ్చలున్.

* * * *

జలధిగభీరధీరుల వెసన్ జలితాత్ములఁజేయు నెంతయు
స్ఖలిమిఁ జెలంగువారల నకారణచింతన తత్పరత్వసం
కులమతులన్ బొనర్చుఁ గడుఁగోమలమాహృదయానఁ [జేయుఁదా
వలము;మనోవిచారము నివాసమొనర్చెరమేశు నెమ్మదిన్.

మృదులతరమగు సదనంబు మదినిఁగూర్చి
క్రూరనైజంబునను వానిఁజీఁజొచ్చెఁ
జలువతావగు జలరాశినిలిచి లోక
ములను దహియించు బాడబమోయనంగ.

అంతకు నంతకాతఁడపరాశ దినాంతరభానుబింబ మ
ట్లింతయుఁ జేవఁదక్కి బలహీనత నాఁటికి నాఁటికిన్ నిజ
స్వాంతము నావరించిన విచారముహెచ్చరమేశుఁడంతటన్
జింతల మానసంబుడుకఁ జీర్ణతనందె మహాద్భుతంబుగన్.

కమల తాఁగోరినట్టిది కాంతయున్న
చిఱుత మానసాహ్లాదంబుఁ గురియుచున్న
లేమిని రమేశచంద్రుండును వ్రీలుచుండె
లేమివంటిది కష్టమింకేమి కలదు.

మరణము సంభవించెనను మంచిదికాని కఠోరబంధ దు
ర్మరణముగాదె ప్రేమి, యవమానము జీవితమున్ననాళ్లు, భీ
కరభయదాయకంబయిన కష్టపరంపర కాకరమ్ము, భా
సురగుణవర్జితమ్ము వనజోద్భవుఁడైన భరింపనేర్చునే.

ఎవ్విధంబుననైన రమేశచంద్రుఁ
డార్జనంబును గావింపఁ డయ్యె నకట !
తుత్తు విస్తారమైన సింహాోత్తమంబు
కసవుమేయుంగ బీటను గ్రాలునొక్కొ.

ఈలాగున దినదినమున్
గాలనియతి నేగుచుండె గాఢరుజార్తిన్
జీలువడి యుండె నాతఁడు
కాలము కనికరముఁ జూపఁ గనదకటకటా.

దారిద్ర్యంబుగణింపమద్భరము సంతాపాంధకారాత్మకం
బారే ప్రొద్దులవెల్లఁ దానఁబడినట్టి బాసంబు వాటిల్లెడిన్
శారీరవ్యథఁ బొందఁ గష్టతరమ[ు] శ్రాంతంబుచూపట్టెడిన్
ఈరెంటం బడినట్టి వానిగతియింకేరీతి నూహింపఁగన్.

నాథుఁ డారీతి వంతలనవయుచున్నఁ
గమల విధికృతంబునకును గాసిఁబొంది
యుండె నెట్టెట్లొ; కాని యతండు శోక
వివశుఁ డగుచుండె మదిలోని జవము వ్రాల.

కమల నొక్కింతయునుఁ బూర్వగాథ మోహ
దృక్కులం జూడఁ డాతఁడు ధీరమతిని
సకల జీవరాసుల కాదిజనున్నఁ దలఁచి
దీర్ఘచింతాసమాధినిఁ దేలి[ు]లుకు.

ఈపరితాపము మాన్పఁగ
నో పరమమునీంద్రవంద్య యెయిరు లెవ్వరకున్

ఓపిక లేదు పరాత్పర
కాపాడుము దేవదేవ కరుణించుహరీ.

అరిషడ్వర్గము నను లోఁ
బఱచుకొనెను వానిఁ ద్రుంప వారిజనాభా
కరుణామతి జ్ఞానాసిని
సరగున దయసేయవయ్య జలజాక్షహరీ.

సంతాపంబునుఁ జెందితి
నంతయు మనమందు శాంతి చొరకుండుటచేఁ
బంతము సూపక నావల
వంతలఁ దుదిఁజేర్ప భక్తిఁ బ్రార్థింతుహరీ.

హృదయంబు కలఁగి కాంతా
ర దవానలమట్లు దుర్భరంబుగఁ జేయన్
సదయాత్మక! తలఁచెద నా
మది శాంతిని గలుగఁజేసి మన్నించు హరీ.

ఆపత్కాలంబందున
నీపావననామ పఠన నెమ్మదిఁ జేయన్
బాపులనక సాఁకెదుగద
రూపరమేశ్వర! ముదంబు నొలికించు హరీ.

నిరుపమ! నిర్గుణ! నిన్నెద నమ్మితి
నీయెడ నీభవబంధములన్
సరగునఁ దత్వఘనాసిని ద్రెంపవె
సన్మునివందిత! సర్వమయా!

పరమదయాత్మక! పావనరూప! సు
పర్వవిమోహిత! భవరహితా
కరుణఁ దలంపుము, కంజదళాక్ష! యు
కారణవత్సల! కావు హరీ.

దురితజనవిదూరా! దోషపుంజాపహారా!
కరివరదవినోదా! గాథయుక్తప్రసాదా!
సరసిజదళనేత్రా! చంచలాతీతగాత్రా
పురహరనుతధీరా! ప్రోవు మామానచోరా.

* * * *

దినదినమున్ ప్రమోదమతిఁ గొల్చుచు వానిసపర్యఁ జేయు[చున్
వినయము ప్రేమ మీఱ సుగుణావళి గాఁగ రమేశుతోడఁ బా
వనముగు గాథలన్ దెలియఁ బల్కుచు, పాపులు శాశ్వతంబు కా
వని మధురోక్తులన్ మృదులభాషణతోడ వచించు నింపుగన్.

ఇంచుక సేదదేరుతఱి నెంచి [illegible]స్వరరమ్యసుమాధురిన్
మించిన వేడ్కతోడ రమణీమణి గానమొనర్చు గీతలన్;
జంచలదీప్తి వ్రాలె ననసాంద్ర రమ్యకళావిభూతి దాఁ
గొంచెము వచ్చిపోవు నటకో గద, [illegible]రనిద్ర జెందగన్.

ప్రబలఝంఝానిలోద్ధూత భాసిలుతిన
తుహినకరుకర సంస్పర్శదోఁగి నుంచ
మారుతము వీచినంతనే జేరినట్టు
రీతి నాతఁడు ప్రీతుఁడై నాతిగన్న.

అంతకంతకుఁ జిత్తంబు శాంతిఁబొంది
సుగుణ నాదరదృష్టులఁ జూడఁజొచ్చె
నాతియత్యంతమోద సన్మానములను
వానిఁగని పాడునవిరళ భావగరిమ.

మానవాతీతమగు రూపు కానరాదు
స్థూలదృష్టికిలోలోన వెలుచుండు
నన్నదమ్ములయందును నతివలందు
దల్లిదండ్రులయందును దనయులందు
నెల్లవారలయందుఁ దానిమిడియుండు
హృదయసీమను వసియించుఁ బదిలముగను.

శ్రుతిపర్వంబగు గీతము
మతిఁబులకలు ప్రేమఁజేయు మానినితో స
మ్మతిమెయినంత రమేశుఁడు
సతి మగుడన్ వినుచుగానచాతురిమెఱయన్.

అనిపలుకాడు వాక్యమున కాతరుణీమణి సింహచందురుం
గనిన సుహాసవక్త్రమునఁ గల్వయుఁబోలెఁ బిహాస వీడనం
బున నెలయేటికూజితము బ్రోలెఁగరంబుమనోంబుజంబునం
దునవిలసిల్లి సంబరముతో మతి గానమొనర్చెసీగతిన్.

అతులధనధాన్య సంపదలందు లేదు
భవ్యగుణముల నిరతంబుఁ బఱగుచుండు

కలిమిలేములతో లేదు కారణంబు
బంధుమిత్రులతో ననుబంధిగాదు
లోకులనుమాటలకును జీకాకులేదు
అశనముగాగొన నిదురింపనాశపడదు
ఒంటిమైనుండఁగోరుఁ దానింటియందుఁ
జిమ్మచీఁకటి వనములం జేరఁగోరు
ననవరత చింతలందేలి యాడుచుండు
ప్రకృతి నిశ్శబ్దముగనుంట సుకృతమగును
హృదయసీమను వసియించుఁ బదిలముగను
మానవాతీతమగు రూపుకానరాదు
స్థూలదృష్టికి లోలోన ద్రేలుచుండు
నన్నదమ్ములయందును నతివలందుఁ
దల్లిదండ్రులయందునుఁ దనయులందు
నెల్లవారలయందుఁ దానిమిడియుండు
సూర్యచంద్రుల కిరణముల్ సోఁకునెల్ల
చోటులంగాని యయ్యదిచోద్యమగుచు
నెండవెన్నెలలే యొడకేగలేవు
యట్టిమానసమధ్యంబునందుఁ జొచ్చు;
పావనంబగు ప్రేమకువందనంబు.

సుగుణమణి

౬

కాఱుమబ్బులు గగనంబుఁ గ్రమ్ముకొనియెఁ
సాంద్రతిమిరంబు గ్రమ్మె; విస్తారముగను
జడి గురియుచుండెఁ వ్రాలెఁ బూజాతులెల్లఁ
ప్రబల ఝంఝానిలమువీవఁ బక్షిగములు
ప్రాణభయమున గూండ్లలోపలను గ్రుంకె
నకట! దుర్భగమగుచుండె నవనియందు
నాదుజీవన మెటు సాఁగబోదు; ఇటుల
నే మదీయహృదయమందు బాము లెన్నొ
చుట్టుకొని నన్ను నిరతంబు స్రుక్కఁజేయ
భిన్నమగుచుండె నాదు గాంభీర్యమెల్ల
గడగడ వడంకె గాత్రంబు; కాని నాదు
చింతలెల్లను బూర్వంపు స్మృతులతోడ
నిస్తులానందమునఁ దేలు నీలనీర
దములమాటున సూర్యబింబమునుఁ గాంచి
కష్టచయములనడుమ సౌఖ్యంబుఁ గాంచి
హృదయమా! నిలుకడజెంది పదిలపడుమా.

మిట్టదాటనిమ్నస్థలిన్ మొలఁగరాదె
గాఢతిమిరావృతము రేయి గడచిపోదె
భానుబింబంబు స్వర్భానువలనఁ జిక్కి
ముక్తిఁ బొందదె ? మఱికష్టములు సతంబె.

సమయవశంబునన్ భువిజసంతతి యెల్లెడఁ బర్ణహీనమై
కమలిననేమి భానుకరగాఢతఁ, గ్రమ్మర నవ్వసంతవి
భ్రమము సెలంగ నూతనసుపల్లవబంధురమౌను గాదె, యా
క్రమమున జీవితంబునను గష్టము దాటి సుఖంబు చేకురున్.

అనితలపోసి నెమ్మనమునందు నొకించుక యూరడిల్లుచుం
డెనుదన బావఁగూర్చి తరుణీమణిమానసమందుఁ గ్రొత్తచిం
తన ముదయించె మామకునఁ దగ్గనిజాడ్యము సంభవిం
[చుటన్
గనమనుజాళి కిట్టులగు కష్టము లొంటిగ వచ్చునేయొటన్.

రజని నిబిడాంధకారకరాళమయ్యెఁ
గుజము లత్తఱిఁ జూడంగఁ గొండలయ్యెఁ
జడి గురియుచుండెఁ గాని యా పడఁతి సుంత
యేని జంకక యేగు సహాసగతిని.

ముదుసల్కై రమేశుగృహమున్విడి రాతిరిజాము దాటినన్
బెదరకఁ జేదియానుగుణభీతి మొయిన్ దనమామఁ జేరియున్
మృదువుగనొత్తెఁ బాదముల మేచలనంబును లేక తీవ్రజా
డ్యపహతి ప్రోడయ్యె సమయంబును గ్రుద్ధుఁడునై నవృద్ధుఁ
[డుండెన్.

కూరుకు లేక, చిత్తమునఁ గుంది నిరంతర బాష్పపూరముల్
గారుచునుండఁగా సుగుణగాటపుబత్తిని వృత్తమూలమున్
జేసెనపల్లి నామునలిఁ జేరి యనిందిత మోహపూర్ణయై
తీరపుమానసంబుననుదుఃఖము ముంపఁగనుండె రాతిరిన్.
వేవినయంత నమ్మునలి వీడెను బ్రాణము, నిద్ర లేక తా
సేవ లొనర్చుచున్న వనజేక్షణ శోకము ముమ్మరంబుగన్
భావము వ్రీలునట్టులటు మానసునై విలపింపఁ జొచ్చె, బా
ష్పావృతలోచనంబుల నహా! యనిరోదసి మాఱుమ్రో
[యఁగన్.
హా! జనకా! యటంచుఁ బొరలాడుచు నచ్చటికేగుదెంచెని
ర్వ్యాజ విశుద్ధమోహమున బాష్పనిరోధితమైనదృష్టులన్
దేజమువీడియచ్చట మృతింగనియుండిన తండ్రిఁజూచి యొం
తోజముమారె గద్గదికతో డర మేశుఁడు దైన్యమొందు మున్.
ఇరువురు నట్లాయెడ దు
ర్భరదుఃఖముతోడనుండ భామినియంతన్
బురపురఁ బొక్కుచు వచ్చెను
గరయుగమున మోమునొత్తి కమల యచటకున్.
అంతట వారల దుఃఖ ము
నంతమునై యుండె గోలుమని యా ముగురున్
స్వాంతంబులు చలియింపఁగ
నెంతయుఁ జింతిలిరి వార లిమ్ముఁ దొలంగన్.

* * * *

వనికు తారధారలచేత వనటఁ బొంది
కాలమున నిగురొత్తు నగములభాతి ;

మొదటి దుఃఖంబు వారల వదలిపోయె,
నాఁడు నాఁటికి శోకంబు వీడకున్నె.
జనకు నంతంబు నిజమనస్తాప మినుమ
డించెను రమేశచంద్రుండు మించినట్టి
కార్యమునఁ జింతనొందంగ ఘనత లేమి
నెంచి మనమందు శాంతించె నించుకంత.
జనకుని కోపకారణము సాంతముగాఁ బరికించి మానసం
బునఁ బరితప్తుఁడౌచు మును ముందుగ నా జనయిత్రి పల్కులన్
దను తలవంచియెంచు నతి దారుణశోకపరీతచిత్తుఁడై
కనఁగ విచారమంత్యమునఁ గానఁగనౌ మనుజాళి కెప్పుడున్.

జనకుఁడు గడవ రమేశుఁడు
తనయునితో సుగుణతోడఁ దన్వీమణితో
దనుఁ గాలముఁ గొంతఁ గడపి
వెనుకను సుగుణకుఁ బలికెను విశదము గాఁగన్.
చనియెను మద్గురుండు దివిజాధిపు వోలగమందు నుండఁ జిం
తనమొయి సింకనైన మదిఁ దాలిమిఁ బూని సురూపధన్యుఁడౌ
మనుజునిఁ జెట్టఁబట్టు మనమందు విషాదము వీడు కాంతరో!
మన మతమందుఁ గన్యలయి మానినులుండుట హేయమా గదా

అనిన రమేశు పల్కులకు నా తరుణీమణి మానసంబునన్
గనుఁగొనరాని శోకము విఖండితధీరనుగా నొనర్పఁ, బా
వనమృదుమానసాబ్జ మనివార్యసమీరహతి న్గలింప, వే
దనమెయి సంచలించెనట తామరపాకున కంకణంబనన్.

మఱియొకని స్వరింపుమనుమాట చెవింబడ నేమి సెప్పఁగన్
వెఱఁగు భయంబు సంకటము విహ్వలమందఁగఁ జేయనా వె
[తా
మఱచెను విశ్వమున్నలుని మాటలవేల్పులఁ బ్రేమజూడు మే
యఱమర లేకయన్న దమయంతిగతిన్ సలిలావృతాక్షియై.

ఊరకయుండెద వేలా
జారెడి బాష్పంబు లిటుల జర్జరమతివై
మారేమి చెప్పకుంటివి
సారసనేత్రా! యటన్న జవ్వనియంతన్.

సంచలించినభావంబుఁ జక్కఁజేసి
రుద్ధగళమును సవరించి శుద్ధమతిని
వాని కిట్లనిపలికె నవ్వనజనయన
క్షమపడంతుల సొమ్మనుసరణిదోఁప.

అక్కటికంబు లేక యిటు లారడిగొల్పఁగ నెట్టులోర్తు నీ
మక్కువఁ దక్కినావె యనుమానముఁ జెందితొ నీమనం
[బునన్
నిక్కవమే వచింతొ రమణీముఖవాగమృతంబుఁ గ్రోలఁగన్
జిక్కెనొ నీతలంపు; తమిజెందితి నీయెడనంచెఱుంగవా.

అలనాఁటి యెలదోఁట యాటలోపల నన్ను
గిలిగింతలనుబెట్టి కేరుచునువు
ఒంటిమై నింటిలో నున్నయంతఁ బిఱుందఁ
గన్నులుమూసి పేరన్న కేలి

వచ్చియు రానట్టి వరుసతోఁ బట్టెనమూల్
సదుపనాకొలఁదుల నాసు దెలిపి
కేయిలు గాచిన రేయి మెయిలుగొబ్బున బొబ్బ
లిడినఁ గౌఁగిట జేర్చి నెలమినను బ్రు
కన్నుసన్నల నగవుల చెన్నుమీఱ
వలచి వలపించితివి నిన్నుఁ దలఁచి యలసి
పొలసి నీపొందు నెదఁగోరి చొక్కియున్న
నాకు నీరీతిఁ బలుకంగ న్యాయమయ్య

అని హృదయానురాగ జనితాశ్రుకణంబులు జొబ్బిలంగగన
వ్వనిత రమేశచంద్రుఁడు మృదుపాదముల న్బిగఁబట్టి [illegible]
మనుమనుతాళిఁగట్టినను సుస్న[illegible]సు, [illegible]తెం
పున నుదిత్రాటఁగట్టి గను పున్నమ[illegible]
కమలబిరానవచ్చి తన కౌఁగిటనున్న కుచహాడు [illegible]సించి నే
యుమనుకృప నిమ్యోడన్ సుగుణానుష్వహా మాసుచుటం చు
[వేడ సం
భ్రమమున నెమ్మదిన్ సుగుణమానిని గౌగ్చిలి సంచు సంచేఁదా
నమృతము వాతెర నలిగెనాయని నాథుఁడు సంశేయించఁగా.

ఇష్టజనముల సంతుష్టి యింపు దనరఁ
గలుగు సంచెనలోనఁ దాఁదలఁచి సుగుణ
నర్మిలిం బెండ్లియాడెను; నిర్మలంపుఁ
బ్రేమ వారలపిని జనుల్ ప్రీతిఁ జెంద.

సమాప్తము.

Printed at Ananda Press, Madras.